# ఈరోజు తెలంగాణ

ప్రజల ఆయుధం..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక :104 ఆదివారం 03-5-2025



విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669


## రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనది: కిషన్ రెడ్డి



**హైదరాబాద్:** రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్– శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్– విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సింధు జలాలను మళ్లించే ఏ నిర్మాణమైనా పేల్చేస్తాం.. పాక్ మంత్రి వార్నింగ్



**పాకిస్తాన్ :** సింధు జలాలపై పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధు ఒప్పందం ప్రకారం పాక్ కు సంబంధించిన వాటా జలాలను మళ్లించేందుకు భారత్ చేపట్టే ఏ నిర్మాణమైనా ధ్వంసం చేస్తామని అన్నారు. జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్తాన్ వ్యవసాయ భూమిలో 80శాతంకు నీటిని అందించే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మంత్రి.. వరుసగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ జలాలను మళ్లించడం తీవ్రంగా పరిగణించబడుతుందని పునరుద్ఘాటించారు. నీటిని మళ్లించడం కోసం సింధు నది పరీవాహక ప్రాంతంలో భారత్ ఆనకట్టలు నిర్మించడానికి ముందుకు వస్తే.. పాకిస్తాన్ స్పందన ఏమిటని అడగగా.. "అది పాకిస్తాన్‌పై దురాక్రమణ అవుతుంది. వారు (భారతదేశం) ఈ రకమైన నిర్మాణ ప్రయత్నం చేస్తే.. పాకిస్తాన్ ఆ నిర్మాణాన్ని ధ్వంసం చేస్తుంది" అని పేర్కొన్నారు.

# ఐటి ఎగుమతులు భేష్!



**హైదరాబాద్ :** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వం కల్పించిన రాయితీలు, మెరుగు పరిచిన మౌలిక సదుపాయాల కారణంగా పెద్దఎత్తున ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. దేశంలో ఐటీ పరిశ్రమల స్థాపనకు, ఐటీ వ్యాపార విస్తరణకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అననుకూల వాతావరణం వల్ల విసిగిపోయిన ఐటీ పరిశ్రమల యజమానులు తమ తదుపరి విస్తరణ కార్యక్రమాలకు హైదరాబాద్ అనువైనదిగా ఎంచుకుంటున్నారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు రెట్టింపయ్యాయి.

2

- ఐటీ కంపెనీల నుంచి సమిష్టిగా రూ.14,865 కోట్ల టర్నోవర్
- ఎగుమతుల్లో దూసుకు వెళుతున్న తెలంగాణ
- జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్ ఏర్పాటుకు సన్నాహాలు
- స్థానికంగా లభ్యమయ్యే ఉత్పత్తులను ఎగుమతి చేసే ప్రణాళికలు
- గత 6 సంవత్సరాలలో తెలంగాణలో 10,189 ఐటీ సంస్థలు
- హైదరాబాద్‌లో విప్రో విస్తరణతో మరో 5000 మందికి ఉద్యోగాలు
- గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్
- 5000 మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు
- హైదరాబాద్ అభివృద్ధిలో అందరి పాత్ర అవసరం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## అంగోలా భద్రతకు మాది భరోసా



- ప్రధాని మోడీ జోనో మధ్య విస్తృత చర్చలు
- 200 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం
- ఉగ్రదాడుల నివారణకు ఉపయుక్తం

**న్యూఢిల్లీ :** అంగోలా అధ్యక్షులు జోవో మాన్యువెల్ గన్‌కాల్వేస్ శనివారం భారతదేశ పర్యటనకు వచ్చారు. అధికారిక లాంఛనాలతో స్వాగతం , అధికారుల స్థాయిలో చర్చల అనంతరం స్థానిక హైదరాబాద్ హౌజ్‌లో ఇద్దరు నేతలు కలిసి మీడియాతో మాట్లాడారు. అంగోలాతో 200 మిలియన్ డాలర్ల వ్యయంతో కూడిన రక్షణ సాయానికి భారతదేశం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇది డిఫెన్స్ క్రెడిట్‌గా ఉంటుందని వెల్లడించారు. ఉగ్రవాదం అంతర్జాతీయ సవాళ్లను పెంచుతోంది. వీటిని నిర్థిష్టంగా తిప్పికొట్టాల్సి ఉంది. ఉగ్రవాదం అణచివేతకు సాగుతున్న పోరులో అంగోలా కూడా స్థిరమైన ధైర్యంతో సాయం అందించాల్సి

మిగతా 2లో



## మణిపూర్ మంటలకు రెండేళ్లు

- మోడీ రాజధర్మం మరిచారు: ఖర్గే
- వెలివేసినట్లుగా వ్యవహారం
- ఈ మధ్యకాలంలో విదేశీ పర్యటనలు

2లో

## 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టి ఏం తీసుకొచ్చావు రేవంత్: హరీష్‌రావు



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి

మిగతా 2లో




## ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పరిశీలనకు కృత్రిమ మేధ

- ఎక్కడ అవినీతి జరిగినా సహించం
- పనులు పూర్తి కాకుండా నేను చెప్పినా బిల్లులు చెల్లించవద్దు
- ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై టోల్‌ఫ్రీ నెంబర్ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2లో

## నేడు దేశవ్యాప్తంగా నీట్ యుజి పరీక్ష

- రాష్ట్రంలో 190 కేంద్రాలలో పరీక్ష నిర్వహణ
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ఉ.11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి
- విద్యార్థులు డ్రెస్ కోడ్ పాటించాలి
- బూట్లు వేసుకుని రావద్దు-చెప్పులతోనే రావాలి
- గతేడాది అనుభవాల దృష్ట్యా ఈసారి పక్కా ప్రణాళిక



2లో

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

ఆదివారం 04 మే 2025

# ఐటి ఎగుమతులు భళా!

ఏ రాష్ట్రంలోనైనా ఎగుమతులు అధికంగా ఉంటేనే రాష్ట్ర ఆదాయం మెరుగవడంతో పాటు ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎగుమతుల్లో దూసుకెళ్తోంది. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అంచలంచెలుగా ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోంది. రాష్ట్ర ఐటీ వ్యవస్థ వృద్ధి పథంలో నడుస్తోంది. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి ఐటీ ఎగుమతుల విలువ రూ. 2.68 లక్షల కోట్లకు చేరింది. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఐటీ సెక్టార్ కు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవుతోంది. అంతేకాక అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.16 లక్షల కోట్ల విలువైన పరికరాలను ఎగుమతి చేయడంతో ప్రపంచ మార్కెట్లో తెలంగాణ సుస్థిర స్థానం ఏర్పరుచుకుంది.

**జిల్లాలో ఎక్స్ పోర్ట్ హబ్ ఏర్పాటు :**

ఎగుమతులను కొనసాగించి ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ప్రతి జిల్లాలో ఎక్స్ పోర్ట్ హబ్ ఏర్పాటు చేసి స్థానికంగా లభ్యమయ్యే ఉత్పత్తులను ఎగుమతి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాక ఆర్థిక ప్రగతిలో గ్రామీణ ప్రాంతాలూ బలోపేతం అవుతాయని ఆశిస్తోంది. ప్రస్తుతం ఐటీ సెక్టార్ లో 9.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. అత్యాధునిక వ్యవస్థలైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, గేమింగ్, విజూవల్ ఎఫెకట్స్, యానిమేషన్ తదితర రంగాలనూ ప్రోత్సహిస్తోంది. ఈ అత్యాధునిక రంగాల్లో ప్రస్తుతం 30,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.

ఈ ఉద్యోగాలను భవిష్యత్తులో లక్ష వరకు తీసుకెళ్లాలన్న యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. మరో వైపు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఏఐ సీటీ ఇప్పటికే రూపుదిద్దుకుంటోంది. అలాగే తెలంగాణ రీసెర్చ్ ఇన్నోవేషన్ సెల్, తెలంగాణ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ లాంటి పలు పాలసీలనూ తీసుకొచ్చింది. అంతేకాక రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు స్టార్టప్ ఇంక్యూబేటర్లు, స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తోంది.

**ఆరేళ్లలో తెలంగాణలో 10,189 ఐటీ సంస్థలు :**

గత 6 సంవత్సరాలలో తెలంగాణలో 10,189 ఐటీ సంస్థలు తెరిచాయి. అయితే అదే కాలంలో 3,369 కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను నిలిపివేసాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఈ వృద్ధిలో ముందంజలో ఉంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ మరియు ఆపిల్ వంటి ప్రధాన ప్రపంచ టెక్ దిగ్గజాలకు ఆతిథ్యం ఇస్తోంది. గత ఐదు సంవత్సరాలలో ఈ ఐటీ కంపెనీలు సమిష్టిగా రూ.14,865కోట్ల టర్నోవర్‌కుదోహదపడ్డాయి.

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్ సెజ్ వంటి ప్రాంతాలలో గణనీయమైన ఐటి మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. హైదరాబాద్ దాటి, తెలంగాణ తన ఐటీ పాదముద్రను వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వంటి టైర్-2 నగరాలకు విస్తరించింది.

భారతదేశ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు, ఉపాధికి తెలంగాణ ఐటీ రంగం గణనీయంగా దోహదపడుతోంది. ఇది భారతదేశ సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో 31 శాతం వాటా కలిగి ఉంది. ఐటీ, ఐటీఈఎస్ రంగంలో 9 లక్షల మందికి పైగా ఉపాధి కల్పించింది.

**హైదరాబాద్‌లో విప్రో విస్తరణ :**

విప్రో కంపెనీ హైదరాబాద్‌లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లిలో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. విప్రో విస్తరణ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధిలో విప్రో కీలక భాగస్వామిగా ఉంది. విప్రో క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత వృద్ధి చెందనుందన్నారు. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేళ్లలో పూర్తి కానుంది. ప్రభుత్వంతో విప్రో చేసుకున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**హైదరాబాద్ అభివృద్ధిలో అందరి పాత్ర అవసరం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

హైదరాబాద్ అభివృద్ధిలో అందరి పాత్ర అవసరమని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ సాంకేతికంగా, వాణిజ్య, వ్యాపార పరంగానే కాకుండా ప్రజల జీవన నైపుణ్యాలను సైతం పెంపొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మంచి పనులు గత ప్రభుత్వాలు చేస్తే దానికి రెట్టింపుతో మంచి చేసేందుకు ఆలోచన చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం లుక్ ఈస్ట్ అని ప్రస్తావించిందని, అయినా దానికి తగ్గట్టుగా అడుగులు వేయలేదన్నారు.

ఫోర్త్‌సిటీ అభివృద్ధి దిశగా:గత ప్రభుత్వం ఏ హామీలు ఇచ్చిందో, రాజకీయాలలోకి పోకుండా ఆస్తుల అభివృద్ధి, రియల్ ఎస్టేట్‌కు సంబంధించి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, పన్నుల విషయంలో మినహాయింపులు, మూసీనది పక్కన వేలంలో కొన్ని స్థలాల విషయాలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమ సర్కార్ కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. నాణ్యమైన నిర్మాణం జరిగితే దానికి తగ్గట్లుగా ధరలు ఉండాలని పేర్కొన్నారు. ఫోర్త్‌సిటీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# మణిపూర్ మంటలకు రెండేళ్లు

**న్యూఢిల్లీ :** దేశ ప్రధాని అయ్యి ఉండి రాజధర్మం అనే కనీస బాధ్యతను నరేంద్ర మోడీ నిర్వర్తించలేదని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే శనివారం నిందించారు. మణిపూర్‌లో తెగల ఘర్షణలు హింసాకాండ ఆరంభమయ్యి రెండేళ్లు కావస్తోంది దేశంలో ఎక్కడ ఎటువంటి కల్లోలం చెలరేగినా, జనం మధ్య ఘర్షణలు చెలరేగినా ప్రధాని అక్కడికి వెళ్లడం , పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించడం రాజధర్మం, పదవిలో ఉన్నందుకు చేయాల్సిన కనీస కర్తవ్యం.

అయితే ఆయన ఇప్పటికీ కూడా మణిపూర్ సందర్శనకు వెళ్లలేదు. బాధితులను పరామర్శించలేదని , ఇంతకూ ప్రధాని మోడీకి మణిపూర్ ఘర్షణలు 2023 మే 3 వ తేదీన ఆరంభమయిన విషయం గుర్తుందా? అని ఖర్గే నిలదీశారు.

రెండేళ్లుగా రక్తసిక్త రీతిలో మణిపూర్ కుంటుతోంది.ఈ ప్రాంత ప్రజల కంటనీరు తుడిచే , కనీసం పలకరించి తానున్నానని తెలిపే బాధ్యత ప్రధానికి లేదా? అని ఖర్గే నిలదీశారు. ఇప్పటికి మణిపూర్‌లో ఎక్కడా సామరస్యం జాడలేకుండా పోయింది. రెండు రోజుల క్రితమే తమెన్‌లాంగ్ ప్రాంతం తెగల మధ్య సంకుల సమరం జరిగిందని తెలిపారు. ఎందరో గాయపడ్డారని చెప్పారు. ఇప్పటివరకూ మణిపూర్ ఘర్షణలలోదాదాపుగా 260 మందికి పైగా అకాల మరణం చెందారు.

వేలాదిగా గాయపడ్డారు. లక్షలాదిగా నిరాశ్రయులు అయ్యి , రాదార్లపై తలదాచుకుంటున్నారు. మణిపూరీయులు అంటే ప్రధానికి ఎందుకీ ఈసడింపు? నిర్లక్ష్యం? వారి ప్రాణాలు గాలిలో దీపాలు కావల్సిందేనా? అని ఆవేదన వ్యక్తం చేశారు.

రెండేళ్ల కాలంలో ప్రధాని మోడీ ఎటువంటి సంకోచాలు లేకుండా 44 విదేశీ పర్యటనలకు సకల సౌఖ్యాలతో రాజమర్యాదలతో వెళ్లి వచ్చారు. ఇది ప్రభుత్వాధినేతగా అవసరమే. ఇక దేశవ్యాప్తంగా అధికారిక పర్యటనల పేరిట 250 వరకూ దేశీయ పర్యటనలు జరిపారు. అయితే ప్రధానికి ఈ మధ్యకాలలో కనీసం పట్టుమని పది నిమిషాలు అయినా మణిపూర్‌లో విడిది చేయాల్సిన అవసరం లేదా? మోడీ వచ్చి వెళ్లగానే సమస్య పరిష్కారం అవుతుందని కాదు కానీ అక్కడి బాధితులలో కనీస ఆత్మస్థయిర్యం పెరగుతుందని ఖర్గే మండిపడ్డారు.

**కేంద్రం పాటిస్తోన్న మణిపూర్ వెలి**

రెండేళ్లుగా ప్రధాని మోడి మణిపూర్‌ను వెలివేశారు. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడంలో హోం మంత్రి అమిత్ షా విఫలం అయ్యారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శించారు. కేంద్రం ఇప్పటికైనా స్పందించాలి. లేదా మణిపూర్ విషయంలో ఏమి చేయలేకపోయ్యామని మోడీ షా ద్వయం అంగీకరించాల్సి ఉంటుందని ఆయన శనివారం తెలిపారు. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడంలో కేంద్రం పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని కాంగ్రెస్ విమర్శించింది.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పరిశీలనకు కృత్రిమ మేధ

**హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు సక్సె కావాలంటే యువ ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం హౌసింగ్ కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ కింద నియామకమైన 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్)లో ఆరు రోజుల పాటు శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న 350 మంది యువ అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన 350 మంది ఇంజనీర్లలో 45 శాతం మహిళలే ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మెరిట్ పద్ధతిలోనే వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. గృహనిర్మాణ శాఖకు మంచిపేరు తీసుకురావాలని ఇంజనీర్లకు మంత్రి సూచించారు.లబ్ధిదారుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర పార్టీల వారు ఉన్నా అర్హులకే ఇళ్లు కేటాయించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే సాధ్యమన్నారు.

**ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దు**

ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని మంత్రి పొంగులేటి సూచించారు. 600 చదరపు మీటర్లలోపే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని, ఎక్కువ విస్తీర్ణంలో ఇళ్లు కడితే తర్వాత రావాల్సిన బిల్లులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో లబ్ధిదారులకు అందాల్సిన నిధులు విడుదల అవుతాయని పొంగులేటి తెలిపారు. గ్రౌండ్ లెవల్‌లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల నిధులు విడుదల చేస్తామని ఆయన తెలిపారు డబ్బులు విడుదల అయ్యాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

**పేదోడి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

పేదోడి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఈ ఏడాది రూ.22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పేదలకు ఇంత పెద్ద ఎత్తున రూ. 5 లక్షలతో సంవత్సరానికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.

పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మరికొద్ది రోజుల్లోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పైలెట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

**ఇంజనీర్లు ఫేజ్-1 నుంచి ఫేజ్ -4 వరకు జాగ్రత్తగా సిఫారసు**

అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి ఇంటిని ట్రాక్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను (ఏఐ)ను పూర్తి స్థాయిలో వాడుతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రతి సోమవారం అర్హులైన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించబోతున్నామని ఆయన చెప్పారు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చివరకు మంత్రిగా తాను ఫోన్ చేసినా ఫేజ్ ల వారీగా వర్క్ పూర్తి కాకుండా బిల్లుల కోసం సిఫార్సు చేయవద్దని ఆయన సూచించారు.

ఇంజనీర్లు ఫేజ్-1 నుంచి ఫేజ్ -4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలపై టోల్ ఫ్రీ నెంబర్ ఇస్తామని ఆ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు చెప్పాలన్నారు. తప్పు జరిగిందని చెబితే చాలు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

**ఈసారి ఆ 300 ఇళ్లకు మాత్రమే మినహాయింపు..**

నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు 400ల నుంచి -600 చ.అడుగుల మధ్యే నిర్మించుకోవాలని అలాంటి వాటికే ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి మండలంలోని ఓ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టామని అయితే కొన్ని ప్రాంతాల్లో 600 చ.అడుగులు దాటి నిర్మించుకుంటున్నారని అలాంటి వాటికి బిల్లులు ఆపివేశామన్నారు.

అయితే వాటిని పడగొట్టడం కంటే ప్రస్తుతానికి 600 చ.అడుగులు దాటి బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు ఈ సారికి మినహాయింపు ఇచ్చి రూ.లక్ష విడుదల చేస్తామని ఆయన చెప్పారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు మించిన విస్తీర్ణంలో బెస్‌మెంట్ వరకు పూర్తయిన ఇళ్లు దాదాపు 300 వరకు ఉన్నాయని వాటికి మినహాయింపు ఇస్తామని మంత్రి తెలిపారు.

అయితే ఇది కేవలం బేస్ మెంట్ వరకు మాత్రమే మినహాయింపు ఉంటుందని, ఆపై జరిగే బ్రిక్స్ వర్క్ నిబంధనలకు అనుగుణంగా 400-ల నుంచి 600 చ.అడుగుల లోపు నిర్మిస్తేనే మిగతా బిల్లులు చెల్లిస్తామని మంత్రి చెప్పారు.

ఈ మినహా యింపు కేవలం పైలట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం అవుతున్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు.

**పదోన్నతులు పొందిన 21 మందికి సర్టిఫికెట్లు అందజేత**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2గా పనిచేస్తున్న 10 మంది సబ్ రిజిస్ట్రార్‌లకు గ్రేడ్-1గా, సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2గా పదోన్నతులు కల్పించారు. ఈ నేపథ్యంలోనే మంత్రి వారికి పదోన్నతి పొందిన సర్టిఫికెట్లను అందజేశారు.

# నేడు దేశవ్యాప్తంగా నీట్ యుజి పరీక్ష

**హైదరాబాద్ :** వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆదివారం(మే 4) దేశవ్యాప్తంగా నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యుజి (నీట్ యుజి 2025) నీట్ పరీక్ష జరుగనున్నది. ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22.7 లక్షల మంది హాజరుకానుండగా, రాష్ట్రం నుంచి నుంచి 72,507 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 500 నగరాలు, పట్టణాల్లో 5,453 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో నీట్ యుజి ప్రవేశ పరీక్ష నిర్వహణకు 190 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరీక్షకు సంబంధించి హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 62 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, వీటిలో 26 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

ఇంగ్లీష్, హిందీతో పాటు 11 ప్రాంతీయ భాషల్లో పెన్ అండ్ పేపర్ పద్ధతిలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారు. నీట్ పరీక్షా కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల బయో మెట్రిక్ హాజరు తీసుకోవడానికి, సరిపడా బయో మెట్రిక్ మిషన్లను సమకూర్చారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో ఒక సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా, ఒక పోలీస్ అధికారిని ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను, మౌలిక సదుపాయాలైన తాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా కలెక్టర్ల సమన్వయంతో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. నీట్ యుజి పరీక్ష నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది.

**ఈ ఏడాది 180 ప్రశ్నలు**

నీట్ పరీక్షలో 180 ప్రశ్నలు ఉంటాయి. అన్ని మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయిస్తారు. నెగెటివ్ మార్కులు ఉంటాయి. 180 ప్రశ్నలలో 45 ప్రశ్నలు ఫిజిక్స్ సబ్జెక్టు నుంచి, 45 ప్రశ్నలు కెమిస్ట్రీ నుంచి, బాటనీ(బయాలజీ, జువాలజీ సబ్జెక్టులు) నుంచి 90 ప్రశ్నలు ఇస్తారు. ఒక తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గుతుంది. నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి.. కచ్చితంగా తెలిసిన సమాధానాలే రాయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**పెన్ను పరీక్షా కేంద్రంలోనే ఇస్తారు**

నీట్ యుజి పరీక్షకు పలు నిబంధనలు, ఆంక్షలను ఎన్‌టిఏ ఇప్పటికే ప్రకటించింది. అడ్మిట్ కార్డుతో పాటు పాస్ పోర్టు సైజు ఫొటో, ఆధార్, ఓటరు గుర్తింపు, పాన్ కార్డు వంటి ఏదైనా గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. నీట్ పరీక్ష రాసేందుకు అవసరమైన పెన్నును కేంద్రంలోనే ఇస్తారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుంచి బయటకు వెళ్లనీయరు. ఉంగరాలు, బ్రాస్‌లెట్లు, చెవి పోగులు, ముక్కు పుడకలు, గొలుసులు, నెక్లెస్‌లు, హెయిర్ పిన్, హెయిర్ బ్యాండ్, తాయత్తులు, పర్సులు, హ్యాండ్ బ్యాగులు, బూట్లు, పొడవు చేతుల చొక్కాలు, చేతి గడియారాలు, పెన్ను, పెన్సిల్, రబ్బరు, కాగితాలు, మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్ ఫోన్లు, హెల్త్ బ్యాండ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని ఎన్‌టిఏ స్పష్టం చేసింది.

డ్రెస్ కోడ్ నిబంధనలివే

నీట్ పరీక్ష రాసే విద్యార్థులు లేత రంగు దుస్తులు మాత్రమే ధరించాలి. అబ్బాయిలైనా , అమ్మాయిలైనా పొడుగు చేతులుండే డ్రెస్సు వేసుకోవద్దు. అభ్యర్థులు బూట్లు వేసుకుని వస్తే పరీక్ష హాలులోకి అనుమతించరు. స్లిప్పరు, తక్కువ హీల్ ఉండే సాండిల్స్ మాత్రమే వేసుకుని రావాలి. వ్యాలెట్, పౌచ్, గాగుల్స్, టోపీలు, హ్యాండ్ బ్యాగులు వంటివి తీసుకురావొద్దని ఎన్‌టిఏ తెలిపింది.

**నకిలీ ప్రచారం చేస్తే చర్యలు: ఎన్‌టిఏ హెచ్చరిక**

దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యుజి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ఏర్పాట్లు చేసింది. గతేడాది నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, అవకతవకల ఆరోపణలతో తీవ్ర దుమారం నెలకొన్న నేపథ్యంలో ఈసారి పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది.

ఈసారి నీట్ యుజి నకిలీ ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. నీట్‌కు సంబంధించి ఏదైనా అనుమానాస్పద, తప్పుదారి పట్టించే కంటెంట్‌ను గుర్తిస్తే వెంటనే విద్యార్థులు, తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేలా ఓ కొత్త ప్లాట్‌ఫాంను రూపొందించారు.

ఈ పరీక్షకు సంబంధించి విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఏ సూచించింది.

నీట్ యుజి పరీక్ష పేపర్ యాక్సెస్‌ని క్లెయిమ్ చేసేలా అనధికార వెబ్‌సైట్‌లు/సోషల్ మీడియా ఖాతాలుబీ పరీక్ష కంటెంట్ యాక్సెస్‌కు సంబంధించి క్లెయిమ్ చేసే వ్యక్తులుబీ ఎన్‌టిఏ లేదా ప్రభుత్వ అధికారులమని చెప్పే వారికి సంబంధించి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను ఈ పోర్టల్ https://neetclaim. centralindia.cloudapp.azure.com ద్వారా నివేదించవచ్చని సూచించింది. ఈ ఫారమ్ చాలా సరళంగా ఉంటుందని, యూజర్లు తామేం గమనించారో, ఎక్కడ, ఎప్పుడు జరిగిందో తెలిపేందుకు వీలుగా సంబంధిత ఫైల్‌ను సైతం అప్‌లోడ్ చేసే వీలుందని తెలిపింది. అనుమానాస్పద క్లెయిమ్‌లపై రిపోర్టు చేసేందుకు ఈ పోర్టల్ మే 4న సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఎటిఏ పేర్కొంది.


# అంగోలా భద్రతకు మాది భరోసా

ఉంటుంది. ఉగ్రవాదులు వారి వెనుక ఉన్న వారి మూలాలను పెరికివేయాల్సి ఉందని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో అమాయక పౌరులు టూరిస్టులుగా వచ్చిన దశలో ఉగ్రపంజాకు బలి అయ్యారు. ఈ విషయాన్ని అంగోలా నేతకుప్రధాని మోడీ సూచనప్రాయంగా తెలిపారు. అంగలా ప్రధాని ఇక్కడికి రావడం వల్ల ద్వైపాక్షిక సంబంధాలు మరింత పటిష్టం అవుతాయి. అంతేకాకుండా ఇండో ఆఫ్రికా భాగస్వామ్యం దిశలో ఈ స్నేహం ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంగోలాకు 200 డాలర్ల ఆర్థిక సాయం అందిస్తున్న విషయాన్ని ఈ దశలో తెలియచేస్తున్నానని చెప్పారు. అంగోలా రక్షణ బలగాల బలోపేతం , ఆధునీకరణకు ఈ సొమ్ము ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామని వివరించారు.

# 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టి ఏం తీసుకొచ్చావు రేవంత్: హరీష్‌రావు

మంజూరైనా ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ (నరేగా) పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని పేర్కొన్నారు. 2024 -25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

# భారతదేశం- పాకిస్తాన్ మధ్య నడిచే రైళ్లు ఏవో తెలుసా..? ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే..




భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి రైలు సౌకర్యం ఉంది. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి సిక్కిం వరకు రైలులో ప్రయాణించవచ్చు. భారతీయ రైల్వేలు దేశంలోనే కాకుండా విదేశాలకు కూడా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అన్ని సౌకర్యాలు, తక్కువ ఖర్చుతో రైలు మార్గం ద్వారా మన దేశం నుండి వివిధ దేశాలకు ప్రయాణించవచ్చు. అయితే, భారతదేశం నుండి ఏయే దేశాలకు రైళ్లు నడుస్తాయి..? వాటికి బుకింగ్ వివరాలు ఎలా ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం.

భారతదేశం తన పొరుగు దేశాలతో ప్రయాణానికి రైలు సౌకర్యాలను అందిస్తుంది. భారతదేశం నుండి నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ లకు రైళ్లు నడుస్తాయి. భారతదేశం నేపాల్ మధ్య రైలు సర్వీసు 2022 ఏప్రిల్ నుండి ప్రారంభమైంది. భారతదేశం నుండి బంగ్లాదేశ్‌కు అనేక రైళ్లు నిరంతరం నడుస్తున్నాయి. అయితే, ప్రస్తుతం పాకిస్తాన్‌కు వెళ్లే రెండు రైళ్లు నిషేధించబడ్డాయి. దీనివల్ల భారతదేశం, పాకిస్తాన్ మధ్య నడిచే రైలు లేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

**భారతదేశం-నేపాల్ రైలు :** భారతదేశం- నేపాల్ మధ్య రైలు సర్వీసు 2022 ఏప్రిల్ 02 నుండి ప్రారంభమైంది. జయనగర్-జనక్‌పూర్/కుర్తా రైలు మార్గంలో ఇండియా నేపాల్ రైల్వే సర్వీసు ప్రారంభించబడింది. ఈ రైలు భారతదేశం, నేపాల్ మధ్య నిర్మాణంలో ఉన్న జయనగర్-బిజల్పూర్-బర్దిబాస్ రైల్వే ప్రాజెక్ట్ మొదటి దశలోని జయనగర్-జనక్పూర్/కుర్తా సెక్షన్ జయనగర్-బిజల్పూర్-బర్దిబాస్ (69.08 కి.మీ) రైల్వే ప్రాజెక్ట్‌లో భాగం. దీని కోసం, భారతీయ పౌరులు ప్రయాణించేటప్పుడు గుర్తింపు కార్డులను తీసుకెళ్లడం తప్పనిసరి. అయితే, నేపాల్ వెళ్లడానికి పాస్‌పోర్ట్ అవసరం లేదు. మీరు స్టేషన్ నుండి దీనికి సంబంధిత టిక్కెట్లు తీసుకుంటే సరిపోతుంది.

ఈ రైలు జయనగర్ నుండి జనక్‌పూర్‌కు ఉదయం 8:15 గంటలకు, మధ్యాహ్నం 2:45 గంటలకు బయలుదేరుతుంది. జయనగర్ నుండి జనక్‌పూర్ చేరుకోవడానికి ఒక గంటా 20 నిమిషాలు, జనక్‌పూర్ నుండి జయనగర్ చేరుకోవడానికి ఒక గంటా 40 నిమిషాలు పడుతుంది. అదే సమయంలో రైలు జనక్‌పూర్ నుండి జయనగర్‌కు ఉదయం 11:05, సాయంత్రం 5:35 గంటలకు బయలుదేరుతుంది. ఇది ఒక రోజులో రెండు రౌండ్లు ప్రయాణిస్తుంది.

**తస్మాత్ జాగ్రత్త..! గంటల తరబడి పబ్జీ ఆడిన యువకుడికి పక్షవాతం..**

భారతదేశం- బంగ్లాదేశ్ మధ్య రైళ్లు: మైత్రీ ఎక్స్‌ప్రెస్- ఈ రైలు భారతదేశం- బంగ్లాదేశ్ మధ్య నడుస్తుంది. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుండి బంగ్లాదేశ్‌లోని ఢాకా వరకు నడుస్తుంది. ఇది వారానికి ఒకసారి నడుస్తుంది. 375 కి.మీ మార్గాన్ని 9 గంటల్లో కవర్ చేస్తుంది. ఈ రైలు యమునా, పద్మ అనే రెండు నదుల మీదుగా వెళుతుంది.

మిథాలీ ఎక్స్‌ప్రెస్- ఈ రైలు భారతదేశంలోని జల్పైగురి, సిలిగురి నుండి బంగ్లాదేశ్‌లోని ఢాకా వరకు నడుస్తుంది. ఈ రైలు సర్వీసు వారానికి ఒకసారి నడుస్తుంది. ఈ రైలు 513 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి పాస్‌పోర్ట్, వీసా అవసరం. ఈ రైల్లో ప్రయాణించాలంటే మీరు స్టేషన్‌కు వెళ్లి టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే, కొన్ని పత్రాలను చెక్ చేసిన తర్వాత మాత్రమే మిమ్మల్ని రైలు ఎక్కడానికి అనుమతిస్తారు.

**భారతదేశం-పాకిస్తాన్ రైలు :** భారతదేశం, పాకిస్తాన్ మధ్య రెండు రైలు సర్వీసులు ఉన్నాయి. ఒక రైలు సంఝౌతా ఎక్స్‌ప్రెస్, మరొకటి థార్ ఎక్స్‌ప్రెస్. సంఝౌతా ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, అట్టారి నుండి పాకిస్తాన్‌లోని లాహోర్ వరకు వారానికి రెండుసార్లు నడుస్తుంది. అదే సమయంలో థార్ ఎక్స్‌ప్రెస్ భగత్ కీ కోఠి (జోధ్‌పూర్, రాజస్థాన్) నుండి కరాచీకి నడుస్తుంది. ఈ రైళ్లు ప్రస్తుతం నిషేధించబడ్డాయి. ఈ రైళ్లలో ప్రయాణించడానికి, ముందుగా పాస్‌పోర్ట్, వీసా అవసరం. భారతదేశం- పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తల కారణంగా ఈ రైళ్లను 2019 ఆగస్టు 9 నుండి నిషేధించారు.

# కరెంటు మీటర్లపై ఆరా !



**హైదరాబాద్ :** దక్షిణ డిస్కం చరిత్రలో లేనివిధంగా కరెంటు మీటర్లు మాయం కావడం, మళ్లీ ఎక్కడో ఒక దగ్గర ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో కనిపించడంతో అధికారులు విస్తుపోతున్నారు. ఇబ్రహీంబాగ్ డివిజన్‌లో దాదాపు వంద మీటర్లు కనిపించడం లేదంటూ ఏడీఈ అంబేద్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరుపుతున్న క్రమంలోనే గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లోని ఓ ఇంట్లో అక్రమంగా దాచిపెట్టిన 42 మీటర్లను కనిపెట్టారు. ఇబ్రహీంబాగ్‌లో వినియోగదారుల పేరిట మంజూరైన మీటర్ల రీడింగ్ కోసం వెళ్తే అక్కడ మీటర్లు లేవు. సదరు సర్వీస్ మీద ప్రతినెలా మినిమమ్ బిల్లు వస్తున్నది.

## పారువెల్లలో స్పిన్ క్లర్ పైపులు, నాజిల్ దొంగతనం...



గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.మే 0 3 గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలోని వ్యవసాయ పరికరాలను శుక్రవారం రోజున రాత్రి ఎత్తుకెళ్లినారు. యాళ్ల రాజిరెడ్డి 15 నాజిల్లు, ఎల్లాల తిరుమలరెడ్డి 15 నా జిల్లు, రెడ్డ వేణి కనకయ్య 9 నా జిల్లు, మద్దికుంట వీరయ్య 9 నా జిల్లు మరియు 25 మీటర్ల సర్వీస్ వైరు, తీగల రాజిరెడ్డి 35 మీటర్ల సర్వీస్ వైరు శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినారు.

## కెనాల్ మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారు పై కేసు నమోదు...



గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 3శుక్రవారం రాత్రి మండలంలోని గునుకుల కొండాపూర్ లో వరద కాలువ కెనాల్ మట్టిని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన బూట్ల సతీష్, గూడెల్లి నరేష్, జనగామ అనిల్ ఎలాంటి అనుమతులు లేకుండా కెనాల్ మట్టిని అక్రమంగా జెసిబి ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తున్నారని కాలువ ఏ ఇ ఇ మహేందర్ దరఖాస్తు మేరకు మట్టి తరలిస్తున్న ప్రదేశానికి చేరుకొని జెసిబి సహా రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీ ఎస్సై అరుణ్ తెలిపారు.

## దేవాలయ ప్రతిష్ట మహోత్సవం



హయత్ నగర్. ఈరోజు తెలంగాణ. మే3

హైదరాబాద్: హయత్ నగర్ మండలం మునగనూరు శ్రీ రామానుజ నగర్ కాలనీలోని శ్రీ గోవింద క్షేత్రంలో నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం నాడు సాయంత్రం శోభాయాత్రతో ప్రారంభమైంది. శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం శోభాయమానంగా జరిగింది. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ క్షేత్రం రూపుదిద్దుకుంది. ఈ నెల రెండో తేదీ నుంచి 8 వ తేదీ వరకు మహోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ రోజు సాయం సమయంలో వరుణుడి కటాక్షం తో ఏర్పడిన చక్కని చల్లని వాతావరణంలో శోభాయాత్ర మునగనూరు ప్రధాన వీధుల్లో సాగి మళ్ళీ దేవాలయానికి చేరింది. దేవాలయంలో ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉన్నాయి. దేవాలయం నుంచి కాలనీ ఆర్చ్ వరకు విద్యుత్ దీపాలంకరణ చేశారు

## అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఐదవ బూతు బిజెపి నూతన కమిటీ ఏర్పాటు



మెట్టు మండలం.ఈరోజు తెలంగాణ.మే 3 అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని తొర్రూరు గ్రామంలో (%దీభూ%) భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో లో 5 బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ యొక్క బూత్ కమిటీ వివరాలను బూత్ కమిటీ ఇంచార్జీ కరాడి అనిల్ కి బిజెపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రణధీర్ రెడ్డి, నక్క రవీందర్ గౌడ్, నక్క నరేందర్ గౌడ్, అందేకార్ నర్సింగ్, %% ప్రవీణ్ పాల్గొన్నారు

# యువతకు విద్య, వైద్య, ఉపాధి హక్కులను కల్పించడంలో పాలకులు విఫలం

### మత ఛాందస విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

### ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కల్లూరు ధర్మేంద్రఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



హిమాయత్ నగర్.హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 3

యువతకు విద్య, వైద్య, ఉపాధి హక్కులను కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని, మత ఛాందస విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణరెడ్డి భవన్ ముందు యువజన సంఘ జెండాను ధర్మేంద్ర ఎగురవేశారు. అనంతరం తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ – దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య (%ూశళీ%) నిరంతరం కృషి సల్పుతున్నదన్నారు. దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని స్వాతంత్ర్యోద్యమంలో, యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిందన్నారు, దేశాన్ని పట్టిపీడిస్తున్న తెల్లదొరలను తరిమిందన్నారు. దేశ స్వాతంత్ర్యానంతరం నల్లదొరల దోపిడీని అడ్డుకునేందుకు 1959 మే 3వ తేదీన ఎఐవైఎఫ్ ఆవిర్భవించిందన్నారు. పొత్తిళ్లలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు సామాజికాభివృద్ధికి పాటుపడుతూ యువజనోద్యమాల వేదికగా ముందుకు సాగిందన్నారు. %ూశళీ% పనిహక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దుచేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్టును రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన కర్తవ్యం పాలకులపై ఉంటుందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు ధ్వజమెత్తారు.ప్రస్తుతం నరేంద్రమోదీ ఆర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యాప్తి చేయడానికి నీచ కుయుక్తులు పన్నుతున్నాడని ఆరోపించారు. దేశ గతిని మార్చే యువతకు ఉపాది అవకాశాలు కల్పించడంలో మోదీ పూర్తిగా విఫలమయ్యారని వారు అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని వారు విమర్శించారు. "భారత రాజ్యాంగాన్ని మారుస్తానంటూ దేశ మంతటా ప్రచారం చేస్తున్న దేశ ప్రధాని మోడీ నిర్లక్ష్యపు వ్యాఖ్యలపై – దేశ ఐక్యత, సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న మనమందరం నినదించాలన్నారు.ప్

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో ఇప్పటికీ విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి, యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. విద్యార్హతలకు తగ్గ ఉపాధి అవకాశాలు లేక మన దేశంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతున్నదన్నారు. ఇటీవల ప్రకటించిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి సంస్థ ఆర్థిక గణాంకాల ప్రకారం దేశంలో నిరుద్యోగ శాతం గతంలో 4.8% ఉండగా, నేడు 23.7% శాతానికి పెరిగిందని, దీని మూలంగా భారత దేశంలో ఉపాధి లేని యువత నిరుద్యోగ సైన్యంగా మారారన్నారు. ఉపాధికి ఊతం ఇచ్చే అన్ని పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాలయాలు, ఐటి రంగాలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారన్నారు. 2016–2025 మధ్యకాలంలో జాతీయ వ్యాప్తంగా నిరుద్యోగ రేటు క్షీణించిందన్నారు. కరోనా మహమ్మారితో విలవిల్లాడుతూ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న మన దేశంలో నిరుద్యోగం పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విద్యలో నాణ్యత ప్రమాణాలు తగ్గడం, యువతలో నైపుణ్యాలు కరువు, పనిచేసే ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యధికంగా వినియోగించడం వంటివన్నీ నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్నాయన్నారు. మరికొంత మంది యువత చిన్నా చితక ఉద్యోగాలు చేయలేక వదులుకొని వెళ్ళిపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి కారణంగా మారిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర యువజన విధానం ద్వారా నిర్దిష్టమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువతకు కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివకుమార్, ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, సభ్యులు కళ్యాణ్, భరత్.... సీపీఐ నాయకులు చెట్టుకింది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యువతకిచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వాలు



హయత్ నగర్. ఈరోజు తెలంగాణ. మార్చి 3అఖిల భారత యువజన సమైక్య ( ఏఐవైఎఫ్) 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని హయత్‌నగర్ మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల కార్యదర్శి మర్రి శోభన్ ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ హయత్‌నగర్ మండల కార్యదర్శి కామ్రేడ్ శేషరాజుపల్లి శ్రీదేవి హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటి యువత దేశ సమగ్రత పరిరక్షణకు, మతతత్వ విద్వేషాల నిర్మూలనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం నిబద్ధతతో పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు. ప్రజా పోరాటాల్లో ఏఐవైఎఫ్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని, ప్రస్తుత పాలకులు యువతను తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ, వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని శ్రీదేవి ఆందోళన వ్యక్తం చేశారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించనంత కాలం దేశాభివృద్ధి సాధ్యం కాదన్నారు. సమాన విద్య, ఉచిత వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఏఐవైఎఫ్ దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో మతోన్మాద శక్తులు పెరిగిపోతున్నాయని, ఆర్ఎస్ఎస్ యొక్క కాషాయ భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. ఈ విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధమని, వీటిని యువత తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు యువత బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని శ్రీదేవి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు వీరన్న, కార్యదర్శి మర్రి శోభన్, హయత్ నగర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు సరిత సుజాత ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు వెంకట్ గంగరాజు సహాయ కార్యదర్శులు పరశురాం యాకన్న అశోక్ గణేష్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం

### జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం



శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 3 జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈరోజు హఫీజ్ పేట్ డివిజన్, మైత్రీ నగర్ కమాన్ వద్ద డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్ గార్ల ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారా

వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, రమణయ్య, రామరాజు, అజిత్ కుమార్,మనోహర్, గణేష్ ముదిరాజ్ ,శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టాభిరామ్ రాజేష్ గౌడ్, వరప్రసాద్, ప్రభాకర్, శివరాజ్ ,శ్రీనివాస్ ,రాము సత్యనారాయణ రాజు, శ్రీనివాస్ యాదవ్,భాష శివ, అభిషేక్,నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు

# యువత రాజకీయాల్లో ఎదగడానికి అవకాశం ఉన్న ఏకైక రాజకీయ సంస్థ కాంగ్రెస్ పార్టీ..

రంగారెడ్డి శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 3 దార్శనిక నాయకుడు సేవకు నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా శ్రీ రేవంత్ రెడ్డి గారు పనిచేస్తున్నారు,అందుకే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి మరియు రాజకీయాల నాణ్యత మెరుగుపడుతోంది అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ గారు..ఈరోజు టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో శంషాబాద్ కేఎల్సిసి కన్వెన్షన్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ గౌరవ సభ్యులు శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి గారు,శ్రీ మధు యాష్కీ గౌడ్ గారు,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి గారు,గౌరవ జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జ్ లు,డివిజన్ అధ్యక్షులు,నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ గారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం అని,అభివృదే ప్రధాన లక్ష్యంగా తాము ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని అన్నారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవ ఎప్పటికీ మరువలేనిదని,కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం,భారత రాజకీయాల భవిష్యత్తు,దేశం పట్ల దార్శనికత కలిగిన,రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే శ్రీ రాహుల్ గాంధీ గారు



రాజకీయాల్లో మాకు ఆదర్శం,స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.ఇక మన రాష్ట్రానికి వస్తే మనకు శక్తివంతమైన నాయకత్వం ఉందని గౌరవ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారు మరియు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ఎల్లప్పుడూ కార్యకర్తకు అండగా ఉంటూ,కాంగ్రెస్ క్యాడర్ కు మద్దతు ఇచ్చి,ప్రోత్సహించే విధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు..కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపు కు అనుగుణం గా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తూ,పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ..

## ఎడిటోరియల్

# ఆర్థికాభివృద్ధిలో అసమానతలెన్నో

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత పాలకులు ఇకనైనా ప్రజల వాస్తవ పరిస్థితిని గమనించి, ఈ ఆర్థికాభివృద్ధి వాపా లేక బలుపా అని బేరీజు వేసుకుని ముందుకుసాగడం ఉత్తమం. ఎందుకంటే ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సంస్థలు వివిధ అంశాలపై ప్రకటించిన అనేక ర్యాంకులు పరిశీలిస్తే భారతదేశ వాస్తవ అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాల' సాధనలో మన దేశం 109వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)లో 134వ స్థానం, సంతోష సూచికలో 126వ స్థానంలో, ఆకలి సూచిలో 105వ స్థానంలో, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహార లోపంలో 111వ స్థానంలో, మహిళా రక్షణ లో 128వ స్థానంలో, మల్టీ డైమెన్షనల్ పావర్టీలో 126వ స్థానంలో, లింగ సమానత్వంలో 129వ స్థానంలో, తలసరి ఆదాయంలో 124వ స్థానంలో, అక్షరాస్యత రేటు 80% శాతం లోపు, నిరుద్యోగం దాదాపు 5% శాతంతో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.ఇటువంటి పరిస్థితుల్లో భారత్ ఐదవ ఆర్థిక వ్యవస్థగా మారటం వల్ల భారతదేశానికి ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకుకలిగిన ప్రయోజనం ఏమిటి? ఇది మన అందరినీ వెంటాడుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నలకు నేటి పాలకులు సమాధానం చెప్పాలి. నేటికి భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రపంచంలోనే ప్రాముఖ్యత కలిగిన వంద విశ్వవిద్యాలయాల్లో మన దేశం నుంచి ఒకటి లేకపోవడం గమనార్హం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అవుతున్నా, నేటికీ వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు సుమారు 70 కోట్ల మందికి పంచుతూ, కనీసం ఒక్క పూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు పరిశీలిస్తే, తేటతెల్లం అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ, పేద మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మండుతున్నాయి.ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తున్నది. ఉద్యోగ ఉపాధి అవకాశాలులేక వలసల భారతంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారినా ఎవరికి లాభం? కేవలం ఈ అభివృద్ధి అంతా కొందరి బడా పారిశ్రామిక వేత్తలు, సంస్థలకు చెందినదిగా గుర్తించాలి. కార్పొరేట్ వ్యక్తుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చెబుతూ పాలకులు ప్రజలను నమ్మించడం ఇకనైనా మానాలి. దేశానికి అన్నం అందించే అన్నదాతలు ఆర్తనాదాలు పాలకులకు వినబడడం లేదు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కనపడటం లేదు. కేవలం నాలుగు రహదారులు, ఆరు విమానాశ్రయాలు, పది పదంతస్థుల ఆకాశహర్మ్యాలు నిర్మించి, యాభై, డెభై అడుగుల విగ్రహాలు, సందర్శించే దేవాలయాలు, ఆకర్షించే కుంభమేళా వంటివి చేయడం ద్వారా దేశంలో పేదరికం తగ్గుతుందా! ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవాలు ఎల్లకాలం దాచలేరు. గతంలో 8%, 9% ఉన్న జిడిపి, నేడు 5 నుంచి 6 మధ్య కదలాడుతున్నదని గ్రహించాలి.ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇకనైనా పాలకులు పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. గతంలో కంటే కొన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా, కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఉంది. 'చైనా' వలే స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. నినాదాలు కాదు సరైన నిర్ణయాలు తీసుకోవడం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు ఊబిలో కూరుకు పోకుండా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. కుల, మత, వర్గ, భాష, లింగ వివక్షలు తొలగించడానికి కృషి చేయాలి. అంతేకాని కొందరు బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ వ్యక్తుల బిలియనీర్ల సంపదే దేశ అభివృద్ధి అని నమ్మి, దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారింది అని చెప్పి మురిసిపోవడం చాలా ప్రమాదకరం అని గ్రహించాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు 'దేశ ప్రజలు అందరి అభివృద్ధే దేశాభివృద్ధి' అని నమ్మి ముందుకు సాగడం ఉత్తమం.

# కర్రెగుట్టల 'అంచున' యుద్ధమా.. శాంతా?




దేశంలో మావోయిస్టులకు ప్రభుత్వాలకు మధ్య దశాబ్దాలుగా సాగుతున్న ఘర్షణ ఇటీవల ఒక కొత్త మలుపు తిరిగింది. ఈ మలుపు 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా, అమిత్ షా హోం మంత్రిగా పరిపాలన ప్రారంభించిన దగ్గర నుంచే చూస్తున్నాం. ఇందుకు తాజా ఉదాహరణగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పరిధిలోని కర్రెగుట్టల ప్రాంతంలో కేంద్ర బలగాలు పొరుగు రాష్ట్రమైన చత్తీస్‌గఢ్ పోలీసుల సహకారంతో సాగిస్తున్న వేటను చెప్పుకోవచ్చు. దాదాపు రెండు వారాలుగా కర్రెగుట్టల ప్రాంతాల్లో ఆపరేషన్ కగార్ (అంచున) సాగుతూ ఉన్నది. భౌగోళికంగా చూసినట్టయితే కర్రెగుట్టలు చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఉన్నాయి. ఇక్కడ వరుసగా దాదాపు 20 నుండి 30 వరకు గుట్టలున్నట్టు అంచనా. ఈ గుట్టల మీద మావోయిస్టులు కొన్ని దశాబ్దాలుగా గుహలు, సొరంగాలు ఏర్పరచుకొని బలమైన షెల్టర్లుగా వాడుకుంటున్నారు. ఈ ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున బాంబులు ప్రయోగించడం, డ్రోన్లు ఉపయోగించడం ఇతరత్రా సాంకేతికంగా, ఆధునికంగా చేతికందిన అన్ని మార్గాలనూ కేంద్ర బలగాలు ఉపయోగిస్తున్నాయి.ఒక విశేషమేమిటంటే కర్రెగుట్టల చుట్టూ ఉన్న తెలంగాణ ప్రాంతంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వైపు గాని, అటు చత్తీస్‌గఢ్ ప్రాంతంలోని సుకుమా, బీజాపూర్ జిల్లాల వైపు గాని దరిదాపుల్లోకి కూడా కేంద్ర బలగాలు మీడియాను అనుమతించకపోవడంతో మీడియా పెద్ద ఎత్తున తనకు తోచిన కథనాలు రాయడం, ప్రసారం చేయడం వల్ల తీవ్ర గందరగోళం ఏర్పడింది. జరుగుతున్నది ప్రత్యక్షంగా చూసే వీలు లేని కారణంగా సత్యాలు రాసే, ప్రసారం చేసే అవకాశం లేకపోవడంతో బాటు, మావోయిస్టు పార్టీ పేరిట ఎవరో విడుదల చేసిన నకిలీ పత్రికా ప్రకటన ప్రచారం, ప్రసారం చేసి ప్రజలకు అసత్యం అందించి మీడియా నాలుక కరుచుకునే పరిస్థితి. ఎన్నో ఏళ్ళుగా తమకు రహస్య స్థావరాలుగా ఉన్న కర్రెగుట్టల మీద తాము ఉన్నామనే అర్థం వొచ్చే విధంగా పత్రికా ప్రకటన ఇచ్చి దాని ఉనికి మావోయిస్టు పార్టీ ఎందుకు బహిర్గతం చేసుకుంటుంది అన్న ఆలోచన మీడియా వారికి రాకపోవడం ఆశ్చర్యం. తరువాత ఒకటి రెండు రోజుల్లోనే మావోయిస్టు పార్టీ ఆ ప్రకటన తాము విడుదల చెయ్యలేదనీ, అది పోలీసులు సృష్టించిన నకిలీ ప్రకటన అని స్పష్టం కూడా చేసింది. ఇది మీడియా దృష్టికి పెద్దగా వచ్చినట్టు లేదు. ఒకటి రెండు మినహాయింపులు ఉంటే ఉండొచ్చు. కర్రెగుట్టల మీద కేంద్ర బలగాలు జరిపిన ఈ ఆపరేషన్ కగార్‌లో ముగ్గురు మహిళలు చనిపోయారు. వాళ్ళు మావోయిస్టు పార్టీకి చెందినవారని పోలీసులు, కాదు అమాయక ఆదివాసీ మహిళలని మావోయిస్టులు అంటున్నారు.దాదాపు పది రోజుల తర్వాత కేంద్ర బలగాలు కర్రెగుట్టల మీద జాతీయ జెండా ఎగరేసి ఏదో శత్రురాజ్యం మీద యుద్ధం గెలిచి అక్కడి మన భూభాగాన్ని ఆక్రమించుకున్నట్టుగా హడావిడి చేసాయి. కర్రెగుట్టలు కేంద్ర బలగాల స్వాధీనం కావడం మామూలు విషయమేమీ కాదు. చాలా కాలంగా అవి మావోయిస్టులకు పెద్ద ఎత్తున ఆశ్రయంగా ఉపయోగపడుతూ వచ్చినవి అనే విషయం ఇంతకు ముందే మాట్లాడుకున్నాం. అయితే కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన అయిపోలేదు. దాని వరుస వెంబడే 20 నుండి 30 వరకు గుట్టలు ఉన్నాయని చెప్తున్నారు. ఎక్కడెక్కడ ఏమున్నాయో రాష్ట్రాల పోలీసు బలగాలకే తెలియని స్థితి. కర్రెగుట్ట, దుర్గం గుట్ట, దోబికొండ, నీలం సారాయి వంటి కొన్ని గుట్టలను ఇప్పటికైతే గుర్తించారు. మొత్తం అన్నిటినీ గుర్తించి పర్యవేక్షించడానికి, మావోయిస్టుల ఆచూకీ తెలుసుకోవడానికి సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్ ఒకటి కర్రెగుట్టల దగ్గర ఏర్పాటు చేశారు. ఇప్పటికే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో భారీ ఎత్తున ప్రాణనష్టం చూసిన మావోయిస్టుల కదలికలు కేంద్ర ప్రభుత్వ ఈ చర్యతో ఇబ్బందికరంగా మారతాయనడంలో సందేహం లేదు. వేరు వేరు పేర్లతో అయినా దేశంలో కొన్ని రాష్ట్రాల్లో, అందునా దక్షిణాదిన నక్సలైట్ ఉద్యమం అర్ధశతాబ్దంగా ఆటుపోట్లను తట్టుకుంటూ, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సాగిన క్రమంలో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడు రాష్ట్రాల శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యగానే చూస్తూ ఉండేది.నక్సలైట్ ఉద్యమం బలంగా ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తరచూ కేంద్రానికి నక్సలైట్ ఉద్యమాన్ని ఎదుర్కోవడం కోసం, దాన్ని అణిచివేయడం కోసం అదనపు బలగాలు కావాలని, అదనపు నిధులు కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేయడం చూసాం. కేంద్ర ప్రభుత్వం, అది ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఈ విజ్ఞప్తిని పెద్దగా పట్టించుకున్న దాఖలాలు చాలా కాలం లేవు. చాలా కొద్ది సందర్భాల్లో కేంద్రం ఈ విజ్ఞప్తుల్ని అరకొరగా అంగీకరించి సాయం చేసిన విషయం కూడా తెలిసిందే. గత పది పదకొండు సంవత్సరాల కాలంలో మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల మీద యుద్ధం ప్రకటించింది. ఈ మాటే ఎందుకనాల్సి వస్తున్నదంటే సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలుమార్లు లోక్‌సభ వేదికగా ఫలానా తేదీలోగా నక్సలైట్ ఉద్యమాన్ని తుదముట్టిస్తామని ప్రకటనలు చేశారు.తాజాగా ఆయన ఇటీవలే లోక్‌సభలో 2026 మార్చి నెల నాటికి మొత్తం నక్సలైట్ ఉద్యమం తుడిచిపెట్టుకుపోతుందని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ఆపరేషన్ కగార్ పేరిట నక్సలైట్ ఉద్యమాన్ని అంతమొందించేందుకు రాష్ట్రాల ప్రమేయం లేకుండా కేంద్ర బలగాలని దింపి దాడులకు ఉపక్రమించింది. ప్రధానంగా మావోయిస్టు ఉద్యమం బలంగా ఉన్న చత్తీస్‌గఢ్, దానికి ఆనుకొని ఉన్న తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో కేంద్ర బలగాలు విస్తృతంగా దాడులు జరిపి అనేక మందిని తుద ముట్టించాయి. అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం 2025 మొదటి మూడు మాసాల్లోనే 140 మందికి పైగా మావోయిస్టులు చత్తీస్‌గఢ్‌లోనే భద్రతా దళాల చేతుల్లో హతమయ్యారు. వీరందరూ మావోయిస్టులని కేంద్ర ప్రభుత్వం లేదు ఇందులో అమాయకపు ఆదివాసీలు కూడా ఉన్నారని మావోయిస్టు ఉద్యమం వాదిస్తున్నాయి. అయితే ఇందులో మావోయిస్టు ముఖ్యులు కూడా కొందరు మరణించారు. 2024లో అయితే మొత్తం 235 మంది మరణించారు. కొన్ని సందర్భాలలో కేంద్ర భద్రత బలగాలకు సంబంధించిన వారు కూడా మావోయిస్టుల దాడిలో చనిపోయారు. ఇదిలా ఉంటే కర్రెగుట్టలలో కగార్ మొదలుకాక ముందే మావోయిస్టులు ప్రభుత్వంతో చర్చలకు రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని ముందుకొచ్చారు. బహుశా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్ మరణాల కారణంగా కూడా మావోయిస్టు పార్టీ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. అయితే ఈ ఆపరేషన్ అంతా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో లేదు. కేంద్ర ప్రభుత్వమే నేరుగా చూస్తున్నందున రాష్ట్రాలు అశక్తంగా ఉండటం, మహా అయితే హింస ఆపండి, చర్చలు జరపండి అని కోరగలవు. కర్రెగుట్టలు తెలంగాణ భూభాగంలో ఉన్నా తెలంగాణ ప్రభుత్వం ప్రమేయం గానీ, ఈ రాష్ట్ర పోలీసుల భాగస్వామ్యం గానీ లేకుండానే ఆపరేషన్ కగార్ సాగిపోతున్నది. అసలు సమాచారం అయినా ఇచ్చారా అన్నది అనుమానమే.గత ఆదివారం నాడు ఓ పక్క ఆపరేషన్ కగార్ కర్రెగుట్టల మీద కొనసాగుతుండగానే పీస్ డైలాగ్ కమిటీ ప్రతినిధులు ప్రొఫెసర్ హరగోపాల్ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పరిస్థితి వివరించి మావోయిస్టులను చర్చలకు పిలవాలని కోరినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు. అదే సాయంత్రం భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్ రావు కూడా దీనికి అనుకూలంగా తీర్మానాన్ని ప్రతిపాదించి లక్షలాది మంది ప్రజలచేత హింస ఆగాలి, చర్చలు సాగాలి అని చెప్పించారు. తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చిన ఈ తరుణంలో ఈ రాష్ట్రంలో అధికారం కోసం పోటీపడుతున్న భారతీయ జనతా పార్టీ ఏం చేస్తుందో చూడాలి. ఇప్పటికయితే ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనా లేదు. నిజానికి మావోయిస్టులతో చర్చల ప్రతిపాదన ఇవాళ కొత్తగా వచ్చింది ఏమి కాదు ఒకటి కంటే ఎక్కువ సందర్భాలలోనే ఇటువంటి ప్రయత్నాలు జరిగాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అప్పటి హోం మంత్రి దేవేందర్ గౌడ్ అధ్యక్షతన సిబిఐ మాజీ డైరెక్టర్ విజయ రామారావు (అప్పుడు ఆయన మంత్రిగా ఉన్నారు చంద్రబాబు ప్రభుత్వంలో), అట్లాగే మరో మంత్రి ఉత్తరాంధ్రకు చెందిన తమ్మినేని సీతారామ్‌లతో కలిసి చర్చల కోసం చంద్రబాబు ప్రభుత్వం త్రిసభ్య కమిటీ ఒకటి ఏర్పాటు చేసింది.అయితే ఆ ప్రయత్నం పెద్దగా ముందుకు సాగలేదు. తర్వాత రోజుల్లో నక్సలైట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీదనే అలిపిరిలో దాడి చేసిన విషయం తెలిసిందే. మరొక ప్రయత్నం కొంత పురోగతి సాధించింది 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే. 2004 మే నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే చర్చలకు ఆహ్వానించడం, నక్సలైట్లు జూన్ మాసంలోనే సీజ్ ఫైర్ ప్రకటించడం, రెండు వైపులా కాల్పుల విరమణ జరగడం, అక్టోబర్ మాసంలో వివిధ నక్సలైట్ పార్టీలకు సంబంధించిన నాయకులు ప్రభుత్వంతో చర్చలకు రావడం జరిగింది.పీపుల్స్ వార్‌గా చర్చలకు ఆహ్వానం అందుకుని మావోయిస్టు పార్టీగా రూపాంతరం చెంది ప్రభుత్వంతో చర్చలకు కూర్చోవడం విశేషం. చర్చలకు సంబంధించిన ప్రక్రియ సాగుతున్న కాలంలోనే సెప్టెంబర్ 21న సిపిఐ ఎంఎల్ పీపుల్స్ వార్, మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా విలీనం అయి 2004 సెప్టెంబర్ 21న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)గా మారాయి. చర్చల కోసం బయటికి వచ్చి అక్టోబర్ 14వ తేదీ నాడు అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఇది అప్పటి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆహ్వానం మేరకు చర్చల ప్రారంభానికి ముందు రోజు నా అధ్యక్షతన జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పార్టీ నాయకుడు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ (ఆర్‌కె) రాష్ట్ర ప్రభుత్వ మంజీరా గెస్ట్ హౌస్‌లో మావోయిస్టు పార్టీ అవతరణ గురించి ప్రకటించారు. అది అట్లా ఉంచితే అప్పుడు నక్సలైట్ పార్టీలకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కొన్ని రోజులు చర్చలు జరిగినప్పటికీ తర్వాత కాలంలో అది పెద్దగా ఫలితాలను ఏమీ ఇవ్వలేదు.ఆనాటి చర్చల్లో పాల్గొన్న ఒక పార్టీ నాయకుడు రియాజ్ తిరిగి అజ్ఞాతంలోకి వెళ్లిన కొద్ది రోజులకు ఎన్‌కౌంటర్‌లో మరణించారు.

# వివాదాల విరాగి.. కలహాల బేహారి

ఆధ్యాత్మికత, వ్యాపారం తరచూ కలిసిపోయే భారతదేశంలో రామ్‌దేవ్ బాబా అనే యోగ గురువు ఈ సమ్మేళనాన్ని అసాధారణంగా కలిపి, నడిపిన వ్యక్తి. పతంజలి బ్రాండ్ ద్వారా ఆయుర్వేద ఉత్పత్తులను హిందూ జాతీయవాదంతో ముడిపెట్టి, కోట్లాది మంది హృదయాలను ఆకర్షించిన వ్యక్తి. ఆయన, ఆధ్యాత్మిక బోధకుడి నుండి వివాదాస్పద వ్యాపారవేత్తగా మారిన ప్రస్థానం విమర్శలకు తావిచ్చింది. ఈ దేశంలో మెజారిటీ ప్రజలను మోసగించాలంటే కాషాయానికి మించిన వేషధారణ మరొకటి లేదు. అందుకే ఈ వ్యాపారవేత్త కాషాయం కట్టి, యోగా బాబా అవతారం ఎత్తి, ఇప్పుడు ఆయుర్వేదం ముసుగులో నాసిరకం ఔషధాలు తయారు చేసి అంతర్జాతీయ వ్యాపారవేత్తగా అవతారం ఎత్తాడు. అనేకసార్లు నకిలీ వస్తువుల జాబితాలలో సంబంధిత సంస్థలు రైడ్స్ చేసి పంతంజలి కల్తీ బాగోతాన్ని శాస్త్రీయంగా ప్రకటించారు.అయినా కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజకీయ పలుకుబడితో నెట్టుకొస్తున్నారు. తాజాగా, హండర్డ్ లాబొరేటరీస్‌కు చెందిన 'రూహ్ అఫ్జా' దక్షిణాసియా ముస్లిం సమాజాలతో ముడిపడిన ఒక పానీయంపై షర్బత్ జిహాద్ అనే వ్యాఖ్యలతో ఆయన మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఈ ఘటన, కొవిడ్- 19 సమయంలో నిరూపితం కాని ఔషధాలను ప్రచారం చేసిన ఆయన చరిత్రతో కలిసి, నీతిహీన వ్యాపార వ్యూహాలను బహిర్గతం చేస్తుంది. ఆ నాసిరకం ఔషధం కొవిడ్‌ను తగ్గిస్తుంది అని నిరూపితం కాని వ్యాపార ప్రకటనలు కేంద్ర వైద్యశాఖా మంత్రి సమక్షంలో, మరో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో ప్రకటించారు. లక్షలాది కొవిడ్ రోగులు నమ్మి మోసపోయారు.అనేకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. సుప్రీం కోర్టు గతంలో ఇలాంటి ఆధార రహిత తప్పుడు ప్రకటనల ప్రచారం పై రామ్ దేవ్ బాబాను, బాలకృష్ణను కూడా తీవ్రంగా మందలించినప్పటికీ, కోర్టుకు క్షమాపణలుచెప్పి తప్పించుకొనప్పటికీ, రామ్‌దేవ్ బాబా బుద్ధులు, పద్ధతులు మారలేదు. కోర్టులో కూడా యోగిగా (కాషాయ వస్త్రాలు ధరించి) కపట నీతినే అనుసరించారు. ఇలాంటి వేషధారుల ప్రభావం సమాజానికి ఎంతటి హాని కలిగిస్తుందో మాటల్లో చెప్పలేము. రామ్‌దేవ్ విజయం వివాదాల నీడలో పెరిగింది. పతంజలి ఉత్పత్తుల సామర్థ్యాన్ని అతిశయోక్తిలతో చూపించారు. వారి ఉత్పత్తులు సర్వరోగ నివారిణిగా వినియోగదారులను తప్పుదారి పట్టించారు. ఈ వ్యాపార ప్రకటనలపై ఆయన ఇతర ఉత్పత్తుల సంస్థల నుండి విమర్శలను ఎదుర్కొన్నారు. షర్బత్ జిహాద్ వివాదం కేవలం మార్కెటింగ్ లోపం కాదు. ఇది ఒక లోతైన సమస్య లక్షణం.మతాన్ని వ్యాపార లాభం కోసం ఆయుధంగా ఉపయోగించే రామ్‌దేవ్ చర్యలు భారతదేశ సామాజిక సామరస్యాన్ని చెడగొట్టేవిగా ఉంటాయి. ఆధ్యాత్మికత, రాజకీయాలు, వ్యాపారం మధ్య సున్నితమైన గీతలను మసకబార్చేవిగా ఉంటాయి. ప్రభావవంతమైన వ్యక్తుల నియంత్రణా అందదండలు ఉండటంతో గర్వం, నిర్లక్ష్యం, ఎవరూ ఏమీ చేయలేరు అనే ధీమా ఆయన ప్రవర్తనలో దృఢంగా పెరిగింది. సుప్రీం కోర్టు, ఢిల్లీ హైకోర్టు ఆయనను జవాబుదారీగా చేయడానికి చర్యలు తీసుకున్నప్పటికీ, ఇటువంటి చర్యలు సరిపోవు. ప్రకటనల నియంత్రణ, ద్వేషపూరిత ప్రసంగాలపై కఠిన శిక్షలు అవసరం.

# బీపీ ఉన్నట్టు ఎలా తెలుస్తుంది..?




ఆరోగ్యవంతులకు రక్తపోటు 120/80కి మించి ఉండరాదు. కానీ, నేడు మధ్య వయసు దాటిన చాలా మందిలో బీపీ ఈ లెవల్స్ కు పైనే ఉంటోంది. అది కొంత కాలానికి హైపర్ టెన్షన్ గా మారుతోంది. జీవన విధానం మారిపోయింది. ఉద్యోగం, ఇంట్లోనూ రకరకాల ఒత్తిళ్ల కారణంగా బీపీ నియంత్రణ దాటుతోంది. రక్తపోటు నియంత్రణలో ఉంచుకోకపోతే ధమనులను దెబ్బతీస్తుంది. శరీరంలోని కీలక అవయవాలపై ప్రభావం చూపెడుతుంది. అందుకే వైద్యుడి సూచనల మేరకు బీపీ నియంత్రణలో ఉంచుకోవడానికి మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ ఎంతుంటుందో క్రమం తప్పకుండా పరీక్షించుకోవాల్సి ఉంటుంది.

**ఏందుకు ఈ రక్తపోటు...?**

గుండె నుంచి రక్తాన్ని ధమనులు శరీరంలోని అన్ని భాగాలకు తీసుకెళతాయి. గుండె రక్తాన్ని చాలా ఒత్తిడితో పంప్ చేస్తుంది. దాంతో అది వేగంగా ధమనుల ద్వారా ప్రయాణం చేస్తుంది. ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. బ్లడ్ ప్రజర్ అందరిలోనూ ఉంటుంది. 120/80కు తక్కువగా ఉన్నంత వరకూ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు రావు. కానీ ఈ ఒత్తిడి పెరిగిపోతేనే ఎన్నో రకాల సమస్యలు మొదలవుతాయి. 120/80కు మించి 140/90 లోపు ఉంటే దాన్ని ప్రీ హైపర్ టెన్షన్ గా చెబుతారు. అదే 140/90 అంతకంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 1 హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) గా చెబుతారు. 160/100 కంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 2 హైపర్ టెన్షన్ గా, అంతకంటే అధికంగా ఉంటే తీవ్ర సమస్యగా పరిగణించాలి. 60 ఏళ్లు దాటిన వారికి 150/90 ఉంటేనే హైపర్ టెన్షన్ ఉన్నట్టు అర్థం చేసుకోవాలి. అదే విధంగా ఈ రక్తపోటు 85/55 వరకు తగ్గినా ఇతరత్రా ఎలాంటి లక్షణాలు లేకుంటే కంగారు పడక్కర్లేదు. తక్కువగా ఉండి కళ్లు తిరుగుతున్నా, తల తిరుగుతున్నా, మూర్ఛిల్లుతున్నా, ఏకాగ్రత లేకపోయినా, కళ్లు బైర్లు కమ్ముతున్నా, వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. హైపర్ టెన్షన్ ఉన్న సమయంలో తలపోటు, తల వెనుక మెడపై భాగంలో బాగా లాగినట్టు ఉండడం, చిరాకు, కోపం తదితర లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. కొంత మందిలో పైకి ఎలాంటి లక్షణాలు కనిపించవు.

**హైపర్ టెన్షన్ ఉంటే వైద్యుడి చెకప్ అవసరం**

హైపర్ టెన్షన్ ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. అప్పుడు మీ వైద్య చరిత్ర, ఏవైనా గుండె జబ్బులు ఉన్నాయా, పొగ తాగే అలవాటు ఉందా తదితర సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కొలెస్టరాల్, డయాబెటిస్ ఉందేమోనన్న అనుమానంతో రక్త పరీక్షలకు సిఫారసు చేస్తారు. దీనికితోడు వైద్యులు స్తెతస్కోప్ తో హృదయ స్పందనలను పరిశీలిస్తారు. వేగంగా కొట్టుకుంటుంటే ధమనుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈసీజీ, ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలను సూచించవచ్చు. దీంతో ముందస్తుగా గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.



**ఇంట్లో**

**బీపీ మానిటర్ ఉంటే సేఫ్**

ప్రీ హైపర్ టెన్షన్ లేదా హైపర్ టెన్షన్ సమస్య ఉంటేనే బీపీ మానిటర్ అవసరం అన్న భావన ఉంటే దాన్ని చెరిపేయండి. ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే రక్తపోటు నియంత్రణ తప్పకుండా ముందుగానే కట్టడి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 25 ఏళ్ల వయసు దాటిన వారందరూ నెలకోసారి అయినా బీపీ చూసుకోవడం ద్వారా అది నియంత్రణలో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది. ప్రారంభంలోనే డాక్టర్ ను సంప్రదించి సూచనల మేరకు జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్ గా మారకుండా జాగ్రత్త పడవచ్చు. సిస్టోలిక్ ప్రజర్ 180 నుంచి 200 పాయింట్లు దాటితే వారి శరీర ధర్మాన్ని బట్టి పక్షవాతం బారిన పడే ప్రమాదానికి చేరువ అవుతున్నట్టు గుర్తించాలి. శరీరంలో తీవ్ర సమస్య ఉందని తెలుసుకోవాలి. హైపర్ టెన్షన్ ఉన్నవారు ఉదయం వేళ బీపీ మానిటర్ తో రోజుకు ఒక్కసారి అయినా చెక్ చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదం ఉన్నవారికి ఉదయం బీపీ ఎక్కువగా ఉంటుందట. వీలుంటే హైపర్ టెన్షన్ బాధితులు ఉదయం, సాయంత్రం కూడా పరీక్షించుకోవడం క్షేమదాయకం.

**బీపీ మానిటర్లలో రకాలు...**

డిజిటల్, మాన్యువల్ అని రెండు రకాల బీపీ పరీక్షా యంత్రాలు అందు బాటులో ఉన్నాయి. మాన్యువల్ అయితే అందులో పాదరసంతో కూడిన స్కేల్ కు ఓ ఎయిర్ బ్యాగ్ (కఫ్) ను పైపు ద్వారా అనుసంధానించి దాన్ని చేతి భుజం కింద కట్టుకోవాలి. 180 పాయింట్ల వరకు గాలి పంప్ చేసి నిదానంగా విడిచిపెట్టాలి. ఆ తర్వాత చేయి మడత భాగంలో కఫ్ కింద స్తెతస్కోప్ ను ఉంచడం ద్వారా బీపీ ఎంతుందో తెలుసుకోవచ్చు. అదే డిజిటల్ అయితే, ఇంత శ్రమ ఉండదు. చేతి పై భాగంలో కఫ్ కట్టేసి బటన్ నొక్కేస్తే చాలు. దానంతట అదే పౌచ్ లోకి గాలిని పంపిస్తుంది. వెంటనే బీపీ ఎంతుందో మానిటర్ లో అంకెల రూపంలో కనిపిస్తుంది. డిజిటల్ లో కూడా మూడు రకాలు ఉన్నాయి. అప్పర్ ఆర్మ్, రిస్ట్, ఫింగర్ బీపీ మానిటర్లు. అప్పర్ ఆర్మ్ అంటే భుజం కింద చేతికి పై భాగంలో కట్టుకునేది. రిస్ట్ కు కట్టుకుని పరీక్షించుకునే దానిని రిస్ట్ మానిటర్ గా పేర్కొంటారు. వేలుకి కట్టుకునే మానిటర్ ఫింగర్ మానిటర్.

**వైర్ లెస్**

వైర్ లెస్ గా పనిచేసేవి కూడా ఉన్నాయి. కఫ్ ను చేతికి కట్టుకోవాలి. బ్లూటూత్ ద్వారా యాండ్రాయిడ్ లేదా ఐఫోన్ లో బీపీ ఎంతుందో చూసుకోవచ్చు. క్వార్డియో, ఐ హెల్త్ తదితర బ్రాండ్లు ఈ రకం మానిటర్లను విక్రయిస్తున్నాయి. ఇందులో ఐ హెల్త్ మానిటర్ ధర ఫ్లిప్ కార్ట్ లో రూ.5వేలు.

> సైలంట్ కిల్లర్. రక్తపోటు (బ్లడ్ ప్రజర్/బీపీ)కి మరోపేరు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే అది ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. మరి బీపీ నియంత్రణలో ఉందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుంది...? బీపీ మానిటర్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షించుకుంటే సరి. అందుకోసం ఆస్పత్రి చుట్టూ తిరగడం కంటే ఓ మంచి బీపీ మానిటర్ ను ఇంట్లో ఉంచుకోవడం ఉపయోగకరం. మరి కొనే ముందు పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయి. అలాగే, బీపీ గురించి చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**ఫలితాల్లో కచ్చితత్వం**

వైద్యులు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన బీపీ మానిటర్లను ఉపయోగిస్తుంటారు. మరి ఇంట్లో పరీక్షించుకోవడానికి సౌకర్యంతో పాటు ఫలితాల కచ్చితత్వం కూడా అవసరం. డిజిటల్ లో రిస్ట్ మానిటర్లు కంటే హృదయానికి దగ్గరగా చేతికి కట్టే అప్పర్ ఆర్మ్ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం ఎక్కువ.

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా అప్పర్ ఆర్మ్ డిజిటల్ మానిటర్లను మాత్రమే సిఫారసు చేస్తోంది. రిస్ట్, వేలికి ధరించే బీపీ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం తక్కువ కనుక వాటిని సూచించలేదు. ఇక సంప్రదాయ బీపీ మానిటర్ లోనూ ఫలితాలు కచ్చితంగానే ఉంటాయి. డిజిటల్ బీపీ మానిటర్లలో బీపీ ఎక్కువగా ఉంటే రెడ్ కలర్, సాధారణంగా ఉంటే గ్రీన్ కలర్ లో ఫలితాలు కనిపించే సౌకర్యం ఉంది. హైపర్ టెన్షన్ రేంజ్ లో ఉంటే హెచ్చరించే మెషిన్లు కూడా ఉన్నాయి. గతంలో చూసుకున్న రీడింగ్స్ ను భద్రపరిచే సౌలభ్యం కూడా అన్నింటిలో ఉంటోంది. సుమారు 100 నుంచి 200 వరకు రీడింగ్స్ స్టోర్ అయి ఉంటాయి. వైద్యుడు దగ్గరకు వెళ్లినప్పుడు చూపించేందుకు ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.

**కఫ్ సైజు**

కఫ్ సైజు చేతికి సరిపోయే విధంగా ఉండాలి. అలాగే సరిగా ధరించాలి. అప్పుడే కచ్చితమైన రీడింగ్ వస్తుంది. పిల్లలకు, పెద్దలకు ఒకే సైజు కఫ్ సరిపోదు. అందుకే వాడే కఫ్ సరిపోకపోతే పెద్దల కోసం మరొకటి కొనుగోలు చేసుకుంటే సరి. కఫ్ లలో స్మాల్, మీడియం, లార్జ్ సైజులు ఉంటాయి. స్మాల్ అంటే 7.1నుంచి 8.7 అంగుళాల మేర కఫ్ పొడవు ఉంటుంది. మీడియంలో 8.8 నుంచి 12,8 అంగుళాలు, లార్జ్ లో 12.8 నుంచి 18 అంగుళాల మేర ఉంటుంది. ఎక్కువ శాతం బీపీ మానిటర్లు మీడియం సైజు కఫ్ తో విక్రయానికి వస్తుంటాయి.

**అడాప్టర్లు ఉన్నవి అయితే బెటర్**

డిజిటల్ మానిటర్లు బ్యాటరీల సాయంతో పనిచేస్తాయి. బ్యాటరీలతోపాటు అడాప్టర్లతో పనిచేసేవి కూడా ఉన్నాయి. అడాప్టర్ అయితే నేరుగా కరెంట్ ప్లగ్ పిన్ కు అనుసంధానించుకుని పరీక్షించుకోవచ్చు.

**గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే.**

## గుడ్డెందుకు తినాలి?



అయితే గుడ్డులో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ.. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కేలరీలు తక్కువ. పైగా చాలాసేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇది పరోక్షంగా బరువు తగ్గటానికీ తోడ్పడుతుందన్నమాట.

కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి.

దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది.

గుడ్డులోని ల్యూటీన్ అనే యాంటీ ఆక్సిడెంటు కంటి జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండటానికీ ఇది దోహదం చేస్తుంది.


రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్టు ఒక పరిశోధనలో వెల్లడైంది.

## పొటాషియం తగ్గితే..



ఖనిజ లవణాల్లో ఒకటైన పొటాషియం మనకు ఎంతగానో తోడ్పడుతుంది. నాడులను, కండరాలను నియంత్రించటం దగ్గర్నుంచి.. ఆహారం జీర్ణం కావటం వరకూ ఎన్నో పనుల్లో పాలు పంచుకుంటుంది. అందుకే పొటాషియం లోపిస్తే కండరాలు పట్టేయటం, గుండె కొట్టుకునే వేగం మారిపోవటం, చర్మం పొడిబారటం, మొటిమలు, అజీర్ణం వంటి సమస్యలెన్నో ముంచుకొస్తాయి. పొట్టుతీయని ధాన్యాలు, మాంసం, చిక్కుళ్లు, పండ్లు, కూరగాయల్లో పొటాషియం దండిగా ఉంటుంది. ముఖ్యంగా అరటిపండు, చిలగడదుంపలతో పుష్కలంగా లభిస్తుంది. అందుకే పండ్లు, కూరగాయలు అంతగా తినకుండా చిప్స్ వంటి చిరుతిళ్లు ఎక్కువగా తినేవారిలో దీని లోపం ఎక్కువగా చూస్తుంటాం.

## బ్యాక్టీరియా 'ఆయుష్షు'!



మన ఆరోగ్యం విషయంలో పేగుల్లోని బ్యాక్టీరియా చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్ట పిండి పదార్థాలను జీర్ణం చేయటం దగ్గర్నుంచి రోగనిరోధకవ్యవస్థకు తర్ఫీదు ఇవ్వటం వరకూ ఎన్నెన్నో పనులు నిర్వర్తిస్తుంది. అంతేనా? ఇది ఆయుష్షు పెరగటానికీ తోడ్పడుతున్నట్టు తాజాగా బయటపడింది. వృద్ధుల ఆరోగ్యం మెరుగ్గా ఉండటానికీ పేగుల్లోని బ్యాక్టీరియాకూ గణనీయమైన సంబంధం కనబడుతుండటమే దీనికి నిదర్శనం. మంచి ఆరోగ్యంగా ఉన్న 90 ఏళ్ల వృద్ధుల్లో కూడా యువ ఆరోగ్యవంతుల పేగుల్లో మాదిరిగానే బ్యాక్టీరియా రకాలు కనబడుతున్నట్టు తేలింది మరి. వృద్ధుల ఆరోగ్యానికి బ్యాక్టీరియా దోహదం చేస్తోందా? ఆరోగ్యవంతుల పేగుల్లో మంచి బ్యాక్టీరియా ఉంటోందా? అనేది స్పష్టంగా తెలియనప్పటికీ.. ఈ రెండింటికీ లంకె ఉండటం మాత్రం నిజమని పరిశోధకులు పేర్కొంటున్నారు. అంటే రక్తనాళాల ఆరోగ్యానికి కొలెస్ట్రాల్ మాదిరిగానే వృద్ధుల ఆరోగ్యానికీ పేగుల బ్యాక్టీరియాను జీవసూచికగా భావించవచ్చన్నమాట. అందువల్ల పెరుగు, పులియబెట్టిన పదార్థాల వంటి ప్రొబయోటిక్స్ తీసుకోవటం మంచిది. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి తోడ్పడతాయి. ప్రొబయోటిక్స్ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి, కొన్నిరకాల క్యాన్సర్ల బారినపడకుండా చూస్తాయి. అందువల్ల ఇవి ఆరోగ్యంగా ఉండటానికి, ఆయుష్షు పెరగటానికి దోహదం చేసే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

## ముందస్తు నెలసరికి పాల రక్ష!




కొందరికి కాస్త త్వరగా నెలసరి నిలిచిపోతుంటుంది (మెనోపాజ్). దీంతో ఎముకలు గుల్లబారటం, గుండెజబ్బుల వంటి సమస్యల ముప్పు మరింత పెరుగుతుంది. అయితే క్యాల్షియం, విటమిన్ డి ఎక్కువగా తీసుకోవటం ద్వారా ఇలా త్వరగా మెనోపాజ్ ముంచుకొచ్చే ముప్పును తగ్గించుకోవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గుర్తించాల్సిన విషయం ఏంటంటే– మాత్రల కన్నా క్యాల్షియం, విటమిన్ డి దండిగా గల ఆహారం తీసుకోవటం మూలంగానే ఈ ఫలితం కనబడుతుండటం. ముఖ్యంగా పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులతో ఇంకాస్త ఎక్కువ ప్రయోజనం చేకూరటం. పాలు, పెరుగు, మజ్జిగ వంటి వాటితో లభించే విటమిన్లు, కొవ్వులు, హార్మోన్లు (ప్రొజెస్టిరాన్, ఈస్ట్రోజెన్ వంటివి) మాత్రల్లో ఉండకపోవటమే దీనికి కారణమని పరిశోధకులు భావిస్తున్నారు.


ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

శనివారం 03 మే 2025

# భళా బెంగళూరు.. ఉత్కంఠపోరులో ఆఖరి బంతికి విజయం













బెంగళూరు: వరుస పరాభవాలతో ఐపీఎల్-18లో అందరికంటే ముందు ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే).. మరోసారి గెలుపు ముంగిట బోల్తా కొట్టింది. చిన్నస్వామి వేదికగా చివరి బంతి వరకూ ఉత్కంఠగా సాగిన పోరులో ఆతిథ్య రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ).. చెన్నైని 2 పరుగుల తేడాతో ఓడించి మళ్లీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకొచ్చింది. బెంగళూరు నిర్దేశించిన 214 పరుగుల ఛేదనలో సీఎస్‌కే.. 20 ఓవర్లలో 211/5 వద్దే ఆగిపోయింది. ఆయుష్ మాత్రె (48 బంతుల్లో 94, 9 ఫోర్లు, 5 సిక్సర్లు) వీరవిహారానికి తోడు రవీంద్ర జడేజా (45 బంతుల్లో 77 నాటౌట్, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) పోరాడినా ఆఖర్లో తడబడ్డ చెన్నైకి ఓటమి తప్పలేదు. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ.. విరాట్ కోహ్లీ (33 బంతుల్లో 62, 5 ఫోర్లు, 5 సిక్సర్లు), జాకబ్ బెతెల్ (33 బంతుల్లో 55, 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), రొమారియా షెపర్డ్ (14 బంతుల్లో 53 నాటౌట్, 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 213/5 చేసింది.

లక్ష్యం చూస్తేనేమో కొండంత ఉంది. ఏడేండ్ల కాలంలో 185ం టార్గెట్‌ను ఛేదించే క్రమంలో చెన్నై విజయవంతమైన దాఖలాల్లేవు. దీంతో ఈ మ్యాచ్ కూడా కష్టమే? అనుకున్నారంతా. పవర్ ప్లేలోనే ఓపెనర్ రషీద్ (14)తో పాటు కరన్ (5) కూడా ఔట్ అవడంతో బెంగళూరు గెలుపు సంబురాలు చేసుకుంది. కానీ ఆయుష్ మాత్రం చెన్నైలో గెలుపు ఆశలు రేపాడు. బౌండరీతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టిన 17 ఏండ్ల ఈ కుర్రాడు.. భువనేశ్వర్ వేసిన 4వ ఓవర్లో 4, 4, 4, 6, 4, 4తో 26 రన్స్ రాబట్టాడు. జడేజా అండగా అతడు చెన్నై స్కోరుబోర్డును పరుగులు పెట్టిస్తూ లక్ష్యాన్ని వడివడిగా కరిగించాడు. సుయాశ్ బౌలింగ్‌లో మిడ్‌వికెట్ దిశగా సింగిల్ తీసిన ఆయుష్.. ఈ లీగ్‌లో తొలి అర్ధశతకాన్ని నమోదుచేశాడు.

షెపర్డ్ పదో ఓవర్లో రెండు సిక్సర్లు, బౌండరీ దంచడంతో చెన్నై వంద పరుగుల మార్కును దాటింది. జడ్డూ కూడా బౌండరీలతో కదం తొక్కి 29 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. ఆయుష్ 94 రన్స్ వద్ద ఎంగిడి బౌలింగ్‌లో కృనాల్‌కు క్యాచ్ ఇచ్చి సెంచరీని జారవిడుచుకున్నాడు. మరుసటి బంతికే బ్రెవిస్ కూడా ఎల్బీగా వెనుదిరగడంతో చెన్నై అభిమానుల్లో టెన్షన్ మొదలైంది. ఆఖరి ఓవర్లో ఆ జట్టు విజయానికి 15 పరుగులు అవసరమనగా.. దయాల్ అద్భుతంగా బౌలింగ్ చేసి 12 పరుగులే ఇవ్వడంతో సీఎస్‌కే ఓటమివైపు నిలిచింది.

ఓపెనర్లు కోహ్లీ, బెతెల్ బెంగళూరు ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభిస్తే ఆఖర్లో షెఫర్డ్ ఖతర్నాక్ ఫినిషింగ్ ఇచ్చాడు. నిఖార్సైన పేసర్ లేని చెన్నై బౌలింగ్‌పై బెంగళూరు ఓపెనింగ్ జోడీ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగడంతో స్కోరు వేగం రాకెట్ వేగాన్ని తలపించింది. బెతెల్, కోహ్లీ బౌండరీలు, సిక్సర్లతో దండెత్తడంతో పవర్ ప్లేలోనే ఆ జట్టు స్కోరు వికెట్ నష్టపోకుండా 71 పరుగులకు చేరింది. 27 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బెతెల్ ఇచ్చిన క్యాచ్‌ను సీఎస్‌కే జారవిడవడంతో బతికిపోయిన అతడు.. ఆ తర్వాత వీరబాదుడు బాదాడు. 28 బంతుల్లో ఈ కుర్రాడి అర్ధ శతకం పూర్తయింది. పదో ఓవర్లో బంతినందుకున్న పతిరాన.. బెతెల్‌ను ఔట్ చేసి ఎట్టకేలకు ఈ జోడీని విడదీశాడు. 9.5 ఓవర్లలోనే ఈ ద్వయం 97 పరుగులను జోడించడం విశేషం.

జడేజా బౌలింగ్‌లో బౌండరీతో కోహ్లీ కూడా ఈ సీజన్‌లో ఏడో హాఫ్ సెంచరీని నమోదుచేశాడు. కానీ సామ్ కరన్ ఓవర్లో కోహ్లీ ఔట్ అవడం.. అదే సమయంలో చెన్నై బౌలర్లు కట్టడి చేయడంతో బెంగళూరు స్కోరుబోర్డు వేగం తగ్గింది. మిడిలార్డర్‌లో పడిక్కల్ (17), రజత్ (11), జితేశ్ (7) వేగంగా ఆడలేకపోయారు. 18వ ఓవర్లో పటీదార్ నిష్క్రమించే సమయానికి బెంగళూరు స్కోరు 159/5 మాత్రమే. ఆర్‌సీబీ 170-180 చేస్తే గొప్ప అనుకున్నారంతా. కానీ కండల్లో కరెంట్ నింపుకుని వచ్చాడో ఏమో గానీ క్రీజులోకి వచ్చిన షెపర్డ్.. ఖలీల్ వేసిన 19వ ఓవర్లో 6, 6, 4, 6, 6 (నోబాల్), 4తో ఏకంగా 33 పరుగులు పిండుకున్నాడు. పతిరాన ఆఖరి ఓవర్లోనూ అతడు..4, 4, 6, 6 తో 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తిచేశాడు.

సంక్షిప్త స్కోర్లు

బెంగళూరు: 20 ఓవర్లలో 213/5 (కోహ్లీ 62, బెతెల్ 55, పతిరాన 3/36, నూర్ 1/26)బీ

చెన్నై: 20 ఓవర్లలో 211/5 (ఆయూష్ 94, జడేజా 77లి, ఎంగి 3/30, కృనాల్ 1/24)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| బెంగళూరు | 11 | 8 | 3 | 0 | 16 | 0.48 |
| ముంబై | 11 | 7 | 4 | 0 | 14 | 1.27 |
| గుజరాత్ | 10 | 7 | 3 | 0 | 14 | 0.86 |
| పంజాబ్ | 10 | 6 | 3 | 1 | 13 | 0.19 |
| ఢిల్లీ | 10 | 6 | 4 | 0 | 12 | 0.36 |
| లక్నో | 10 | 5 | 5 | 0 | 10 | -0.03 |
| కోల్‌కతా | 10 | 4 | 5 | 1 | 9 | 0.27 |
| రాజస్థాన్ X | 11 | 3 | 8 | 0 | 6 | -0.78 |
| హైదరాబాద్ | 10 | 3 | 7 | 0 | 6 | -1.19 |
| చెన్నై X | 11 | 2 | 9 | 0 | 4 | -1.11 |

నోట్: జ-జట్టు, మ్యా-మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, ఫ.తే-ఫలితం తేలనిది పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్